# నేను సైతం

ప్రపంచంలో అసలు దయలేని విషయం అంటూ ఏదయినా ఉంటే ఏం చెబుతావయ్యా... అంటే – చెప్పేదేముంది? నాకిప్పుడు ఒకటే జవాబు అనుకొంటాడు రామారావు బాధగా. ఏమిటి అంత కష్టం కలిగించేది? అని అడిగితే యింకొంచెం బాధగా "కాలం అండీ... ఎంత నిర్దయగా కరిగిపోతూ ఉంటుందీ..."

సోమవారం నుంచి శనివారం వరకూ ఎంత కష్టపడతామండీ. మనం చేసే ఉద్యోగం కానీండి... వృత్తి కానీండి... అన్ని రోజులూ మనకు స్పష్టంగా తెలుస్తాయి. ఉదయం నుంచి రాత్రి వరకూ పని చేస్తాం. కొలవాలే కానీ ఈ రోజులన్నీ ఎంత పొడుగో. కానీ ఆరు రోజులు ఆశగా ఎదురుచూసే ఆదివారం అసలు ఎప్పుడు, ఎక్కడ, ఎలా మొదలవుతుందో తెలీదు. యిట్టే గడిచిపోదూ ఎవరికయినా – ఎంత దారుణమండీ బాబూ... అసలు మనకు అవకాశం యివ్వలేదు గానీ ఆదివారం అనే డ్రస్సుకి కొలతలు యింకా ఎక్కువ పెట్టే వాళ్లం కాదూ... పగలయినా, రాత్రయినా.

తన ఆలోచనలకి బాధ తోడవడంతో బాధే ఎక్కువ ఫీలయ్యాడు రామారావు.



"లేటుగా నిద్రలేవటం, నిన్నటి ప్రపంచాన్ని రాత్రంతా టీవీలో వీక్షించినా మళ్లీ చూసిన విషయాన్నే పేపర్లలో చదవడం...


యింద కాఫీ... అంటూ విసుక్కుంటూ కాఫీ అందించింది అనసూయ. నా భార్యగా సమాజానికి పరిచయం అయి, యిరవై ఏళ్లయినా సామాజిక స్పృహ ఏమాత్రం లేదని నాకు మాత్రమే తెలిసిన మనిషి.

మనం, సమాజం, సామాజిక స్పృహ అంటూ ఏదైనా చర్చించే సందర్భంలో "ఏంటండీ... ముందు మన కుటుంబం గురించి ఆలోచించండీ. రోజులో ముప్పావువంతు సమయానికి సరిపడా ఆఫీసు పని, అది చాలక మళ్లీ ఆ ఆలోచనలతో కలవరింతలూ అవీనూ... అంటూ ఝాడించేసింది.

చదివేది చిన్న తరగతులే అయినా పిల్లల్ని పట్టించుకోండి... వర్తమానం బాగుంటేనే భవిష్యత్తు బాగుంటుందంటూ చురకేస్తూ. ప్రస్తుతానికి చిన్న సైజు ఆఫీసర్నే అయినా నా గతం తాలూకు పునాది సరిగా లేకపోయిందిగా అవి కెలికినట్లనిపించింది.

ఆఫీసుకి వచ్చానే గానీ నా ధ్యాస పనిమీద నిమగ్నం కాలేదు. ప్రతి ఆఫీసులో ఉన్నట్లే మాకూ రెండు వర్గాలు ఉన్నాయి. పనిచేసే వర్గం, చేయని వర్గం. పని చేసే వాళ్లు వాళ్లకి పని తప్ప వేరే పని యింకోటి అవసరం లేనట్లు వాళ్ల పని, వాళ్లది కాని పనీ చేస్తూంటే... పని చేయని వర్గం యథాప్రకారంగా అన్ని విషయాల్నీ ముచ్చటిస్తోంది. మధ్యమధ్యలో కొద్దిగా పనిచేస్తూ...

లంచ్‌బ్రేక్‌లో నా సీనియర్ సుబ్బారావు




గారితో కలసి భోజనం చేసే అలవాటునాది. ఏ విషయం గురించి అయినా ఆయన మాట్లాడే విధానం నాకు నచ్చటంతో మా మధ్య స్నేహం కూడా ఎక్కువే. అప్పుడప్పుడూ అటుంటారు "కొలీగ్స్ అందరూ స్నేహితులు కాలేరంటూ".

లంచ్ సమయం అయినా నేను కదలక పోవటంతో ఆయనే నావద్దకు వచ్చారు టైమ్ గుర్తు చేస్తూ. లంచ్ టైమ్ నిమిషం కూడా పొడిగించకుండా భోజనం ముగించి, మరలా పనిలో నిమగ్న మవటం ఆయన ప్రత్యేకత. ఆ విషయంపై అప్పుడప్పుడు వ్యంగ్యంగా అనుకోవటం కోసం మా ఆఫీసులో పని చేయని వర్గం వాళ్లకి ఆయన టైమ్ మేనేజ్మెంట్ కూడా ఓ టాపిక్. సుబ్బారావుగారు మా ఆఫీసుకి ట్రాన్స్‌ఫర్ మీద వచ్చినప్పటి నుంచి ఆయన పని ముగించేదాకా నేనూ పనిచేస్తూ ఉండటం అలవాటయింది. ఈమధ్యకాలంలో అన్ని చోట్లా పని పెరిగిపోయింది కదా!

"వెళ్దాం రండి" సుబ్బారావు గారి పిలుపుతో నా పని ముగించి యథాప్రకారం పెండింగ్ వర్క్ తాలూకు పేపర్లు సర్దుకొని బయటకు వచ్చాం...

మనం రిటైర్ అయ్యేదాకా ఈ పెండింగ్ ఎప్పుడూ వుంటూనే వుంటుంది. అసలు కుటుంబం అనే ఆలోచనే లేకపోతే యింటికి వెళ్లడం కూడా జరగదు. కుటుంబ వ్యవస్థ మూలాలు బలంగా వున్న దేశం కదా మనది నవ్వుతూ అన్నారు సుబ్బారావుగారు.

రోజూ ఆఫీసుకి దగ్గర్లో ఉన్న పార్కుకి వెళ్లి కొద్దిసేపు గడపటం, ఆరోజు ఆఫీసు విషయాలు, యితరత్రా మాట్లాడుకోవటం సుబ్బారావు గారు వచ్చినప్పటి నుంచీ నాకు అలవడిన ఒక మంచి లక్షణం.

**ముళ్లపూడి శ్రీనివాసరావు**

**మొదటి కథ**

"రామారావు గారూ ఏమిటి ఇవాళ అదోలా ఉన్నారు? కారణం సోమవారమా?" అన్నారు నిశ్శబ్దానికి విశ్రాంతినిస్తూ చిన్నగా నవ్వుతూ. ఆదివారాలు చిన్నవిగా ఉంటాయనే నా అభిప్రాయం ఆయనకు గుర్తుకు వచ్చిందనుకొంటాను.

ఎలా ప్రారంభించాలో అర్థంకాలేదు నాకు. నా మొహంలో బాధ, బేలతనం రెండూ అర్థమయ్యాయనుకొంటాను - పర్వాలేదు... చెప్పండి అన్నారు అనునయంగా. వయసులో చిన్నవారిని కూడా గౌరవంగా సంబోధిస్తారు ఆయన.

అంతకంతకూ మనుషుల్లో సామాజిక స్పృహ కొరవడుతోంది కదూ! అది ప్రశ్నో, నా అభిప్రాయమో తెలియకుండా బాధతో కూడిన స్వరంతో అన్నాను.

'ఏం జరిగిందో వివరంగా చెప్పండి' అనునయిస్తున్నట్లుగా అన్నారు సుబ్బారావుగారు.

నిన్న సాయంత్రం ఒక సెంటర్‌లో జరిగిన సంఘటన గురించి ఆలోచిస్తూ మధనపడుతున్న నేను ఆ విషయాన్ని ఆయనకు వివరించాను...

...జనం గుంపుగా మూగి చూస్తుంటే నేనూ వెళ్లాను. ఇద్దరు యువకులు మోటార్ సైకిల్‌పై వేగంగా వెళ్తూ ఒక సైక్లిస్ట్‌ని ఢీ కొన్నారట.



'శ్రీ వేదగిరి కమ్యూనికేషన్స్' మరియు 'కథాకేళి' సహకారంతో పశ్చిమగోదావరి జిల్లా రచయితల సంఘం కొవ్వూరులో నిర్వహించిన 'కథా రచన వర్క్‌షాప్' సందర్భంగా శ్రీ కొనకళ్ల వెంకటరత్నం చిత్రపటానికి పూలమాల వేస్తున్న శ్రీ పోరంకి దక్షిణామూర్తి. చిత్రంలో శ్రీయుతులు కాటూరు రవీంద్రత్రివిక్రమ్, వేదగిరి రాంబాబు, మనాశ్రీ, జిల్లా రచయితల సంఘం అధ్యక్షురాలు శ్రీమతి ఎ.వి.డి. సత్యనారాయణమ్మ.

అతను రక్తం మడుగులో పడి ఉంటే జనం చుట్టూ చేరి చోద్యం చూస్తున్నారు. వారిలో ఎవరికీ అతనిని ఆసుపత్రికి తీసికెళ్దామనే ఆలోచనే లేదు. అదేమీ అరణ్యం కాదు. ప్రక్క వీధిలోనే ఆసుపత్రి ఉంది. యాక్సిడెంట్ జరిగిన ప్రదేశానికి ఇరవై అడుగుల దూరంలోనే ఆటో స్టాండ్ కూడా ఉంది. ఆ ఆటోడ్రైవర్లందరూ కూడా జనంలో చేరి ఆ దృశ్యాన్ని చూస్తున్నారు.

జనంలోంచి ఎవరో 108 కి ఫోన్ చేయండి... అని సలహా ఇచ్చారు, మరొకరు ఉదారంగా ఫోన్ చేసి, వస్తోంది... అంబులెన్స్ అని గర్వంగా ప్రకటించారు. అంతేకానీ... ఈలోపుగానే తాము అతన్ని ఆస్పత్రికి చేర్చవచ్చని, యాక్సిడెంట్ సందర్భాలలో ప్రతి సెకనూ విలువైనదేననీ ఎవరికీ తోచలేదు. తోచినా తమకెందుకులే ఈ రిస్క్ అనే ఆలోచన...

విషయం తెలిసి నేను జనాన్ని తప్పించుకొంటూ లోపలికి వెళ్దామని ప్రయత్నిస్తున్నంతలోనే అంబులెన్స్ వచ్చి, గాయపడిన వ్యక్తిని తీసుకుని ఆసుపత్రి వైపు పరిగెట్టింది. యాక్సిడెంట్‌కి, అంబులెన్స్ రావడానికీ మధ్య 15-20 నిమిషాల టైమ్ ఉంది. ఈ మధ్యలో జరగరానిది జరిగితే...? ఇదీ నా బాధ.

నిజమే... ఈ 108 సేవలు వచ్చిన తరువాత కొంతయినా నయం. లేకపోతే పరిస్థితి ఏమిటో. కానీ అవకాశం ఉన్నప్పుడు కూడా ప్రజలు ఈ సేవల కోసమే ఎదురు చూడడం దారుణమే. ప్రక్కనే ఉన్న ఆటోలో హాస్పటల్‌కి చేరిస్తే అతనికి 5 నిమిషాలలోపే వైద్యం ప్రారంభమయ్యేది. కానీ అంబులెన్స్ కోసం 15-20 నిమిషాలు ఎదురుచూడడం సమంజసం కాకపోయినా, అక్కడ బాధ్యత తీసుకొనేదెవరు? స్వగతంలా అన్నారు సుబ్బారావుగారు.

ఇంకో బాధాకరమైన విషయం ఏమిటంటే... ఒక యువకుడు ముందుకొచ్చి ఆస్పత్రికి తీసికెళ్దామంటే... ఎందుకండీ రిస్క్... ఆ తర్వాత పోలీస్ కేసులూ, కోర్టులూనూ... ఎందుకు? 108 వస్తే వాళ్లే చూసుకొంటారు అని జనం వారించారట. అక్కడ విన్న మరో విషయం చెప్పాను.

నిజమే. జనం తాము చేయరు, చేసే వాళ్లకు సాయపడకపోగా అడ్డు పుల్లలు వేస్తారు. 'నా ఇల్లు - నా కుటుంబం' అనే విషయానికి ఇచ్చినంత ప్రాధాన్యత 'మనము - మన సమాజం' అనే విషయానికి ఇవ్వడం లేదు. ప్రజలకు సమాజం పట్ల తమ బాధ్యతను వివరించగలిగితే కొంత ప్రయోజనం ఉంటుంది. దీర్ఘంగా నిట్టూరుస్తూ అన్నారు సుబ్బారావుగారు.

అవును... ఈ విషయమై మనం ఏదో ఒకటి చేయాలి. ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించుకొంటూ గడిపేయడం కాదు - ఈ సమాజం కోసం ఏదో ఒకటి చేయాలి... నా గొంతులో నాకే తెలియని ఏదో కొత్తదనం, మనసంతా ఉద్విగ్నత.

సుబ్బారావుగారు ఏదో చెప్పబోతున్నా పట్టించుకోకుండా కొనసాగించాను... ఇక నా ఆదివారాలు పొట్టివి కాదు. ఆదివారాలను సమాజసేవ కోసం ఉపయోగిస్తూ వాటి పొడవు పెంచుతాను. ఇక నుంచి ప్రతివారమూ ఆదివారం కోసం ఎదురు చూస్తాను... ఇంట్లో పెళ్లాన్ని సాధిస్తూ రోజంతా టీ.వి.తోను, పత్రికలతోనూ బద్ధకంగా గడపడం కోసం కాదు... ఈ సమాజానికి, ఈ దేశానికీ నేను ఏమి చేయగలననే ఆలోచన చేయడం కోసం, చేసి చూపించడం కోసం...

సుబ్బారావు గారి వద్ద శెలవు తీసుకుని, తేలికపడ్డ మనసుతో, రెట్టించిన ఆత్మ విశ్వాసంతో ముందుకు కదిలాను... ●